క్లుప్తంగా

రైతు కుటుంబానికి పరిహారం చెల్లించాలి

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీరు నిలిచిపోవడంతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు నాగయ్య కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం చెల్లించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారీ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేఎల్ఐ ద్వారా సాగు నీరు అందిస్తామని ప్రభుత్వం చెబితేనే రైతులు వరి పంట సాగు చేసుకున్నారని, పంట చేతికి రాక ముందే నీటిని నిలిపివేయడంతో నాగయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. నాగయ్య కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు ఇతర రైతుల పంటలు ఎండిపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, దుర్గాప్రసాద్, నర్సింహ, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

వెల్దండ: మండల పరిధిలోని బైరాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బుధవారం రూ.2 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ మల్లేష్‌యాదవ్, జగన్, సురేష్, రాజుయాదవ్, వెంకటేష్, నిరంజన్, శ్రీను, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

వేలంతో ఆదాయం

లింగాల: మండల పరిధిలోని అప్పాయపల్లిలో సలేశ్వరం జాతరను పురస్కరించుకుని బుధవారం రచ్చకట్ట వద్ద నిర్వహించిన వేలంలో రూ.41 వేల ఆదాయం సమకూరిందని సర్పంచ్ నీలవేణి తెలియజేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయల అమ్మకాన్ని మంద్రెకారి శంకోజీ రూ.31 వేలకు, తైబజార్ వేలాన్ని యాదగిరి సలేశ్వరం రూ.10 వేలకు దక్కించుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాశీనాథం, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలి

కొల్లాపూర్ రూరల్: పట్టణంలో మామిడి మార్కెట్ యార్డును ప్రభుత్వం నుంచి త్వరగా ఏర్పాటు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎన్మన్‌బెట్లలో ఆయన బీఎస్పీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్ యార్డు లేనందున మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మార్కెట్‌యార్డు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు రైతులు కాయలు తీసుకెళ్లి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీఎస్పీ నాయకులు దాస్, తదితరులు ఉన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ



కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 2007–2008 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.20వేల విలువైన 8 కంప్యూటర్ కుర్చీలను బుధవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పూర్వ విద్యార్థులు, యువకులు ముందుకు రావడం ఎంతో అభినందనీయనమని హెచ్ఎం వెంకట్‌రెడ్డి అన్నారు. కృష్ణ, పూర్వ విద్యార్థులు వేణుమాధవ్, పార్వతి, గిరిజ, పరమేష్, తిమ్మారెడ్డి, మోహిన్ పాల్గొన్నారు.

రక్షణ దుస్తులు వినియోగించాలి

బిజినేపల్లి: పంటలకు పిచికారీ చేసే సమయంలో రైతులు రక్షణ దుస్తులు వినియోగించాలని పాలెం ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డా.మల్లారెడ్డి సూచించారు. బుధవారం పాలెం కేవీకే ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, రాజేంద్రనగర్ పురుగు మందుల అవశేషాల విభాగం సంయుక్తంగా షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా రైతుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందాలంటే సరైన సమయంలో చీడపీడల యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

- ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

లింగాల: మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 17 వరకు నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ గువ్వల బాల్‌రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో పురాతనమైన ఈ రామాలయం నల్లమల ప్రాంతానికే తలమానికమని అన్నారు. దేవాలయం అభివృద్ధికి తనవంతుగా సహకారం అందిస్తామన్నారు. బౌరాపురం పుణ్యక్షేత్రం రాష్ట్రం ఏర్పడిన తర్వాత వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభం..

ఆలయ ఆవరణలో వేదబ్రాహ్మణులు అంకురార్పణ నిర్వహించి ఉత్సవాలకు నాంది పలికారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించే ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

అమ్రాబాద్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పదర మండలంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల విష ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయన్నారు.

అచ్చంపేట రూరల్: మండలంలోని రంగాపూర్‌లో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రారంభించారు.



లింగాల రామాలయంలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు



లింగాలలో పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

ఆలయాలు ముస్తాబు

అచ్చంపేట: పట్టణంలోని ఆలయాలు శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. లింగాల కోదండా రామాలయం, శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున, చక్రసహిత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీదేవి, ఉప్పునుంతల రోడ్డులోని ఆంజనేయ షిరిడి సాయి మందిర్, భక్త మార్కండేయ, ఆంజనేయ అయ్యప్ప ఆలయం, ఉత్తర కోనేరులోని అంజనీమాత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం సీతారాముల కల్యాణం నిర్వహించేందుకు బంధం రాజు, కందూరు సుధాకర్, మండికారి బాలజీ, నల్లపు శ్రీనివాసులు ఏర్పాట్లు పూర్తి చేశారు. లింగాల కోదండరామస్వామి ఆలయంలో నవమి ఉత్సవాలు 15 రోజుల పాటు జాతర, సలేశ్వరం ఉత్సవాలు కొనసాగుతున్నాయి. వాసవీ కన్యకాపరమేశ్వరీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చక్రసహిత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో, భ్రమరాంబ ఆలయంలో శ్రీరామనవమి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

కందనూలు: సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి జిల్లా కేంద్రంలో రామాలయం సిద్ధమైంది. ఆలయంతో పాటు, ప్రధాన రోడ్డును విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేశారు.

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం నిర్వహించే శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబయ్యాయి. కుడికిల్ల, సోమశిల, ఎన్మన్‌బెట్ల గ్రామాల్లోని రామాలయాలు సుందరంగా తీర్చిదిద్దారు.



కుడికిల్లలో ముస్తాబైన రామాలయం

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

తాడూరు: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్యాణలక్ష్మి చెక్కులు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ ఫలాలు

తెలకపల్లి: సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు 53 మందికి కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించి కేక్‌కట్ చేసి కార్యకర్తలు సంబరాలు చేశారు. డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, భాస్కర్‌రెడ్డి, మామిళ్లపల్లి యాదయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాడూరులో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి

ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం

కల్వకుర్తి రూరల్: దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని, ఈ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి వస్తుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలియజేశారు. బుధవారం మండలంలోని వేపూరులో భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేపూరు గేట్ నుంచి సమావేశ స్థలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పథకాలను అమలు చేస్తున్న తీరును జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు అబద్ధపు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు, గోవర్ధన్, విజయ్‌గౌడ్, ఎద్మ సత్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

పెంట్లవెల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్‌లో బుధవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని మదనగోపాలస్వామి ఆలయ సమీపంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పెంట్లవెల్లి మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యలన్నింటిని త్వరలోనే తీర్చిదిద్దుతానని, అంతేకాకుండా ఇరవై ఏళ్ల నుంచి పరిపాలించిన నాయకులు చేయలేని పనిని ఈ మూడేళ్లలో చేసి చూపించానని అన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాలకు సమాన న్యాయంగా అభివృద్ధి చేస్తామన్నారు. పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్టని అన్ని విధాలుగా పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో మహిళల వద్దకు వెళ్లి కూర్చొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ ఉమామహేశ్వరి, మతీన్, వెంకటేశ్వర్లు, విజయరామారావు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో విద్యను బోధించాలి

కొల్లాపూర్: పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు బోధించాలని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సూచించారు. బుధవారం కొల్లాపూర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. చిన్నారులు పట్టభద్రుల వేషధారణలో అలరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అభినందనలు తెలిపారు.

గ్రీన్‌ల్యాండ్ స్కూల్‌లో...

పట్టణంలోని గ్రీన్‌ల్యాండ్ స్కూల్ విద్యార్థులకు మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ఫేర్వెల్ పార్టీ ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు.



ప్రజల మధ్యలో కూర్చొని నేరుగా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

భక్తులకు భద్రాద్రి తలంబ్రాలు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయం సందర్శించుకునే భక్తులకు భద్రాద్రి తలంబ్రాల బియ్యం అందజేస్తున్నట్లు ఆలయ నిర్మాణ దాతలు రామకృష్ణారెడ్డి, జలంధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి బ్రదర్స్ తెలిపారు. శ్రీరామ భక్తులకు ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా భద్రాద్రి సీతారాముల కల్యాణం 'తలంబ్రాల బియ్యం'ను ఇంటి వద్దనే అందజేసేలా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రత్యేక కృషితో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. బుధవారం అచ్చంపేట డిపో మేనేజర్ రాజశేఖర్ ద్వారా 300 ప్యాకెట్లు తలంబ్రాల బియ్యం అందుకు గానూ రూ.34,800 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేశామని చెప్పారు. చంద్రయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

16 లీటర్ల సారా స్వాధీనం

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలో ఎల్లూరు నుంచి సారాను ద్విచక్రవాహనంపై బాటిల్స్‌లో తీసుకెళ్తుండగా.. రూట్ వాచ్‌లో భాగంగా ఎక్సైజ్ అధికారులు వాహనదారుడిని పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న సంచిలో 16 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఏడుకొండలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

విక్రయదారులకు అవగాహన

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో సారా విక్రయిస్తున్న వారి ఇళ్లలో తనిఖీలు చేసి సారా తయారు, విక్రయించరాదని అవగాహన కల్పించామని ఎక్సైజ్ శాఖ ఎస్ఐ బాల్‌రాజ్ తెలియజేశారు. బుధవారం గ్రామంలో సారా తయారీ, విక్రయదారుల ఇళ్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది దాడులు చేశారు. ఇళ్లలో దాచిన 250 లీటర్ల బెల్లం ఊటను పారబోశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ రూరల్: ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించనున్న దళితహక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ప్రథమ మహాసభను శుక్రవారం నిర్వహిస్తున్నామని, మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి బుధవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, చిన్నకుర్మయ్య, చెన్నయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

తెలకపల్లి: మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో కొలువై ఉన్న శ్రీముఖ దుర్గాదేవి ఆలయం వద్ద విశ్వకర్మ పంచాంగాన్ని ఆవిష్కరించారు. విశ్వబ్రాహ్మణులు రామాచారి, శ్రీను, రేణాచారి, బాలకృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషక విలువలతో ఆహారం

కల్వకుర్తి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంతో కిశోర బాలికల్లో రక్తహీనతతో పాటు అనేక వ్యాధులు అరికట్టే అవకాశం ఉందని ఆర్డీఓ రాజేశ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చిరుధాన్యాలను తీసుకోవడంతో బాలబాలికలకు పోషక విలువలు పెరుగుతాయన్నారు. గర్భిణిలు ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ ఎలా చేసుకోవచ్చో వైద్య సిబ్బంది వివరించారు. సీడీపీఓ వెంకటమ్మ, ఏడీ జగదీశ్వరి, పద్మావతి, అరుణ, లక్ష్మీదేవి, వెంకట్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని రైతువేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తహసీల్దార్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తెలకపల్లి: చిరుధాన్యాలు ఎంతో లాభదాయకమని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మండల కేంద్రంలో గర్భిణిలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలతో రక్తహీనత ఎలా నివారించవచ్చో మండల పోషణ స్థాయి సమావేశం కాంప్లెక్స్ కార్యాలయంలో నిర్వహించారు.

పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

బల్మూర్: పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తూ.. వారి సంక్షేమం కోసం తపిస్తుందని, ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలతో గ్రామాల్లో గడప గడపకు తిరుగుతున్నామని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తెలియజేశారు. బుధవారం మూడో రోజు మండలంలోని కొండనాగులలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ.. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. వెంకట్‌రెడ్డి, శ్రీపతిరావు, సుధాకర్‌గౌడ్, విష్ణు, జంగయ్య, నర్సింగ్‌రావు, రాంప్రసాద్‌గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న వంశీకృష్ణ

కొల్లాపూర్‌లో సత్యాగ్రహ దీక్ష

కొల్లాపూర్: రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వ రద్దును నిరసిస్తూ.. పార్టీ పిలుపుమేరకు బుధవారం కొల్లాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. శిబిరంలో పార్టీ నాయకులు నల్ల చొక్కాలు, కండువాలు ధరించి కూర్చున్నారు. రాముయాదవ్, పరశురామ్‌నాయుడు, శేఖర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

తాడూరు: ఉపాధిహామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి పని కల్పించేలా చూడాలని డీఆర్‌డీఓ నరసింగరావు అన్నారు. బుధవారం మండలంలోని అంతారం, యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరులో నర్సరీలతో పాటు ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. నర్సరీలో గ్రామానికి అవసరమైన అన్ని రకాల మొక్కలను పెంచి వచ్చే హరితహారానికి నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీఓ గంగామోహన్, ఏపీఓ ప్రవీన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కొల్లాపూర్: ఎన్నికల విధులకు సంబంధించి బీఎల్ఓలుగా పనిచేస్తున్న వారికి గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ మండల బీఎల్ఓలు తహసీల్దార్ రమేష్‌నాయక్‌కు వినతి అందజేశారు. నాగరాజు, స్వామి, శివరాం పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

తాడూరు: మండల కేంద్రం నుంచి ఎండబెట్ల మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డు పనులను విజిలెన్స్ అధికారులు బుధవారం పరిశీలించారు. 20 రోజుల నుంచి పనులు కొనసాగుతున్నాయి. బీటీ నిర్మాణం ముందు కంకర శాతం ఎంతవరకు ఉంటుంది అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు దయాకర్‌రెడ్డి తెలిపారు. రూ.2.5 కోట్లతో పనులు జరుగుతున్నట్లు ఏఈ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

వాల్‌పోస్టర్ విడుదల

తాడూరు: సామాజిక న్యాయం, అభివృద్ధి, కులనిర్మూలన కాగితాలకే పరిమితమైందని డీఎస్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో డీఎస్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. శివశంకర్, కురుమయ్య పాల్గొన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీ

బల్మూర్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం నామమాత్రంగా కొనసాగింది. సమావేశంలో ఆరోపణలు ఉన్న గ్రామాల మేటీలు, కూలీలు హాజరు కాకుండా అధికారులు కేవలం సిబ్బందితోనే సరిచప్పుడు లేకుండా ముగించారని ప్రజలు విమర్శించారు. మండలంలో 2020 జనవరి నుంచి మార్చి 2022 వరకు రూ.9.24 కోట్ల వ్యయంతో మొత్తం 1,811 పనులు చేపట్టగా.. 15 రోజులుగా డీఆర్‌పీలు గ్రామాల్లో పర్యటించి పనులను పరిశీలించారు. ఈ పనులపై నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో మండల వ్యాప్తంగా రూ.19 వేలు అక్రమాలు జరిగినట్లు వెల్లడించగా.. రూ.23 వేలు రికవరీకి ఆదేశించారు. జరిగిన పనుల్లో రూ.2.56కోట్ల మెటీరియల్ వర్కులు, రూ.6.67కోట్లు కూలీల చెల్లింపులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఇద్దరికి షోకాజ్ నోటీసులు..

సామాజిక తనిఖీలో మండలంలోని అనంతవరం కార్యదర్శితో పాటు వీరంరాజీపల్లిలో నిర్వహించిన పనుల అవకతవకలపై ఏఈ పీఆర్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చామని అడిషినల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి తెలియజేశారు. అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరీ, ఏపీడి శ్రీనివాసులు, విజిలెన్స్ అధికారి నజీర్, ఎంపీడీఓ దేవన్న, సువర్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న రాజేశ్వరి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com







